విద్యాభివృద్ధికి పెద్దపీట

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, ఏప్రిల్ 16: విద్యా అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, మోడల్ పాఠశాలలో రూ.5 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ సహకారంతో పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఆయా పాఠశాలలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పీ సీబీ మెంబర్ బాలా జీ సింగ్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ భూప తిరెడ్డి,డీఈవో రమేశ్‌కుమార్, తాసీల్దార్ కార్తిక్‌కుమార్, ఎంఈవో చంద్రుడు, ఎం పీడీవో సత్యపాల్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మణ్ ఉన్నారు.

బాధితులకు చెక్కులు పంపిణీ

బాధితులకు చెక్కులను అందజేస్తున్న ఎఫ్‌ఆర్‌వో ఈశ్వర్

లింగాల, ఏప్రిల్ 16 : చిరుత, పెద్దపులి దాడిలో చని పోయిన పశువుల యజమానులకు బుధవారం స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్‌ఆర్‌వో ఈశ్వర్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు నెలల కింద చిరుత, పెద్దపులి దాడి చేసి గేదె, గొర్రెలు, ఆవులకు హతమార్చడంతో కేసున మోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని క్యాంపురయవరం గ్రామానికి చెందిన సూర శేఖర్ లేగ దూడకు 10వేలు, పాతధారారం గ్రామానికి చెందిన మహేశ్ గొర్రెలకు 10వేలు, పెద్దకొత్తపల్లి మండలం మారేడుదిన్నెకు చెందిన ఆవుకు రూ.13వేలు నష్టపరిహారం చెక్కును అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌వో జయదేవ్, ఎఫ్‌ఎస్‌వో రాంబాబు, ఎఫ్‌బీవో ఖాదర్‌పాషా పాల్గొన్నారు.

నాలుగు నెలలుగా జీతాల్లేవు

- పట్టించుకోని శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం

అచ్చంపేటటౌన్, ఏప్రిల్ 16 : నాలుగు నెలలుగా జీతాలు లేవని శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం పట్టించుకోవడంలేదని టీపీటీఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, ఉపాధ్యక్షుడు ఉషన్న అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్‌లో ఉపాధ్యాయులు నాలుగు నెలలుగా జీతాలు అందతేదని, పాఠశాల ఎదుట విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి టార్గెట్‌లు పెట్టి మరీ సెలవు రోజులో కూడా విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ జీతాల విషయానికి వస్తే మాత్రం యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుర్మ య్య, రాజు, ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారిపై చర్య తీసుకోవాలి

ఉప్పునుంతల, ఏప్రిల్ 16 : అధికార పార్టీ నాయకుల కనుసన్నలో పనిచేస్తూ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మైనింగ్ అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రావు బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నెల రోజులుగా మండలంలోని దుందుబీ వాగులో మన ఇసుక వాహనం ఆన్‌లైన్ సిస్టంను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని, కాగా కొద్ది రోజుల కిందట మండలంలోని లక్ష్మాపూర్, మొల్గర గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు కృష్ణయ్య, రాము, శ్రీనివాస్‌గౌడ్ ఇసుక బుకింగ్ కోసం మైనింగ్ డిపార్ట్ మెంట్‌లో ఆన్ లైన్ చేసుకోవడం జరిగిందన్నారు. వారికి ఆన్‌లైన్ బుకింగ్ రాకపోవడంతో మైనింగ్ వారిని సంప్రదించగా కార్యాలయంలో మైనింగ్ డిపార్ట్ మెంట్‌లో పనిచేస్తున్న వినోద్‌కుమార్ అనే ఉద్యోగి మీరు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారని మీకు ఆన్ లైన్ బుకింగ్ ఇవ్వవద్దని పెద్దాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు వత్తిడి తేవడంతో బుకింగ్ ఆపడం జరిగిందని చెప్పడం జరిగిందన్నారు. బాధితులు ముగ్గురు 20-3-2025 రోజు ప్రభుత్వానికి చెల్లించవల్సిన రూ.15వేలు కాగా అధనంగా మరో రూ.3వేలు మొత్తం రూ.18వేలు ఫోన్ నెంబర్ 9908427225 ఫోన్‌పే ద్వారా డబ్బులు వెయించుకున్నాట్లు తెలిపారు. అధికారిపై విచారణ చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే కలెక్టర్ మైనింగ్ ఏడీకి విచారణ చేపట్టవల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

గ్రామాల్లో సమస్యలు రానీయొద్దు

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 16 : గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు రానీయకుండా పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధవ హించాలని డీపీవో రామ్మోహన్‌రావు సూచించారు. బుధవారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ పంచాయతీని ఆయన సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ప్రజలకు సేవలందించాలన్నారు. ముఖ్యంగా వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలలో ఎప్పటికప్పుడు మొక్కలను పరిశీలించి గ్రామంలో జూన్-జూలైలో మొక్కలను నాటేందుకు తగిన విధంగా వాటిని సిద్ధం చేయాలన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పంచాయతీ కార్యదర్శి రమేశ్‌ను అడిగి తెలుసుకున్నాడు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Pittala Shiva Kumar S/o Venkataswamy, aged 34 years, Occ: Agriculture, R/o Peddakothapally Village and Mandal, Nagarkurnool Dist. **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house plot extent 180 Sq.yards, in Sy.nos.5/1, 4A10 situated within the limits of Peddakothapally Village & Mandal, Nagarkurnool Dist. **bounded by: East:** Road, **West:** Plot No.28, **North:** Plot No.26, **South:** Land of others.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

అధికారిపై చర్య తీసుకోవాలి

ఉప్పునుంతల, ఏప్రిల్ 16 : అధికార పార్టీ నాయకుల కనుసన్నలో పనిచేస్తూ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మైనింగ్ అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రావు బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నెల రోజులుగా మండలంలోని దుందుబీ వాగులో మన ఇసుక వాహనం ఆన్‌లైన్ సిస్టంను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని, కాగా కొద్ది రోజుల కిందట మండలంలోని లక్ష్మాపూర్, మొల్గర గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు కృష్ణయ్య, రాము, శ్రీనివాస్‌గౌడ్ ఇసుక బుకింగ్ కోసం మైనింగ్ డిపార్ట్ మెంట్‌లో ఆన్ లైన్ చేసుకోవడం జరిగిందన్నారు. వారికి ఆన్‌లైన్ బుకింగ్ రాకపోవడంతో మైనింగ్ వారిని సంప్రదించగా కార్యాలయంలో మైనింగ్ డిపార్ట్ మెంట్‌లో పనిచేస్తున్న వినోద్‌కుమార్ అనే ఉద్యోగి మీరు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారని మీకు ఆన్ లైన్ బుకింగ్ ఇవ్వవద్దని పెద్దాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు వత్తిడి తేవడంతో బుకింగ్ ఆపడం జరిగిందని చెప్పడం జరిగిందన్నారు. బాధితులు ముగ్గురు 20-3-2025 రోజు ప్రభుత్వానికి చెల్లించవల్సిన రూ.15వేలు కాగా అధనంగా మరో రూ.3వేలు మొత్తం రూ.18వేలు ఫోన్ నెంబర్ 9908427225 ఫోన్‌పే ద్వారా డబ్బులు వెయించుకున్నాట్లు తెలిపారు. అధికారిపై విచారణ చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే కలెక్టర్ మైనింగ్ ఏడీకి విచారణ చేపట్టవల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలి

- కలెక్టర్ సంతోష్

మున్సిపల్ పరిధిలో నీటి వసతులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 16: నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి నీటి వసతుల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని మిషన్ కాంపౌండ్ కాలనీ, బీసీ కాలనీలో తాగునీటి వసతులను అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా? ప్రజలు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులతో కలిసి అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించారు. నీటి ట్యాంకులు, పైపులైన్లు, ఇతర నీటి సరఫరా సంబంధిత మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పైపులైన్ లీకేజీలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

రేషన్ దుకాణంల్లో తనిఖీ..

నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్లలో రేషన్ దుకాణాన్ని కలెక్టర్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నాణ్యత, సంచుల తూకాలను పరిశీలించారు. అర్హత గల ప్రతి పేదవాడికి సన్నబియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్‌కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం సన్నబియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవసహాయం, తాసీల్దార్ సబిత, కమిషనర్ నరేశ్‌బాబు, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

తాడూరు, ఏప్రిల్ 16 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్, మందులు నిల్వ చేయు స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. ఆయా వార్డుల్లో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యులకు సూచించారు. ఓపీని అనుసరించి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ దవాఖాన పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో సేవలు అందించాలని కలెక్టర్ వైద్యసిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవసహాయం, జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

తాడూరు, ఏప్రిల్ 16 : రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎట్టిధార్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామచంద్రా డ్డి, డైరెక్టర్లు, సంఘం సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలి

- డీఈవో రమేశ్‌కుమార్

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 16 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. మండలంలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోర్టర్‌ను కార్పొరేట్ స్థాయిలో రూపొందించి అందరినీ ఆకట్టుకునేలా ప్రధానోపాధ్యాయుడు కుర్మయ్య అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వినూత్నంగా రూపొందించిన కరపత్రాన్ని బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ఆవిష్కరించారు. ఉచితంగా బుక్స్, యూనిఫామ్స్, క్వాలిటీ ఎడ్యుకేషన్, డిజిటల్ క్లాస్ రూమ్, ప్యూరీఫైడ్ డ్రింకింగ్ వాటర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి సదుపాయాలు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యనందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు విశేషంగా ఆకట్టుకునేలా రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు కుర్మయ్యను డీఈవో అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కుర్మయ్య, ఏసీ రాజశేఖర్ రావు, స్కూల్‌గేమ్ కార్యదర్శి పాండు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లీశ్వర్‌ది ప్రభుత్వ హత్యే..

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 16 : నల్లగొండ జిల్లా బొక్క ముతల పహవాడ్ గ్రామానికి చెందిన ధర్మరపు మల్లీశ్వరి(27) కుల వివక్షతో ఆత్మహత్య చేసుకున్న ఘటనపై జిల్లా స్వేరోస్ నాయకులు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ కులవివక్షతో మల్లీశ్వరి అనే యువతి మరణం పట్ల ప్రభుత్వం కావాలని నిజాన్ని దాచి నిందితులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు. ముమ్మాటికీ కుల వివక్షతోనే మల్లీశ్వరి మరణించిందని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, జాయింట్ సెక్రటరీ ధర్మరాజ్, రాము, సంపత్‌కుమార్, కాశీం, రమేశ్, వీరస్వామి, జగన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

వెల్దండ, ఏప్రిల్ 16 : చిట్టీలు, ఫైనాన్స్ వ్యవహారాలతో ప్రజలను మోసిగించిన ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఎంఈవో చంద్రుడు బుధవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని రావిచెట్టుబావి తండా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న పాలది కిశోర్ ప్రైవేట్ చిట్టీలు, ఫైనాన్స్ పేరుతో డబ్బులు వసూళ్లు చేసి తిరిగి ఇవ్వకుండా మోసిగించారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఈవో విచారణ జరిపి విధుల నుంచి కిశోర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

పిడుగు పాటుకు ఆవు మృతి

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 16 : మండలంలోని ఆంజనేయ తండాలో కేతావత్ బిచ్య చెందిన ఆవుపై పిడుగుపడి మృతి చెందిన ఘటన చోటు బుధవారం చేసుకున్నది. బాధిత రైతు కథనం మేరకు తండాలో ఓ చెట్టు కింద ఆవును కట్టేసి ఉంచగ మోస్తారు వర్షంతోపాటు పిడుగు పడడంతో ఆవు అక్కడిక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ.50వేలు ఉంటుందన్నారు.

వ్యక్తికి గాయాలు

వంగూరు, ఏప్రిల్ 16 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డ ఘటన మండలంలోని సర్వాయిపల్లిలో బుధవారం చోటు చేసుకున్నది. వివరాలిలా నల్గొండ జిల్లా డిండి మండలం తవుకలాపూర్ గ్రామానికి చెందిన భీము డు బైక్‌పై డిండి వెళ్తుండగా హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై సర్వారెడ్డిపల్లి గేటువద్ద ప్రమాదవశాత్తు అదుపుతప్పి పడిపోయాడు. బీముడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

భూభారతి నిర్వహణలో రెవెన్యూ శాఖ కీలకం

- తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

మాట్లాడుతున్న రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 16 : రాష్ట్రంలో భూభారతి నిర్వహణలో రెవెన్యూ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందని, భూభారతి చట్టంపై మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో భూభారతి చట్టంపై, రెవెన్యూ అధికారులకు అవగాహన కార్యక్రమంలో జిల్లాలోని ఆర్డీవోలు, తాసీల్దార్లు, వ్యవసాయాధికారులతో కలెక్టర్, కమిషన్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు. భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులందరూ అవగాహన కలిగి ఉండాలని, అవగాహన సదస్సులు పక్కాగా నిర్వహించాలని కలెక్టర్, కమిషన్ చైర్మన్‌లు సూచించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ 13నెలలపాటు 18 రాష్ట్రాల చట్టాలను పరిశీలించి రూపొందించిన పటిష్ట చట్టం భూభారతి చట్టం అన్నారు. రైతులకు చెందిన భూముల రికార్డుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేలా రూపొందించిన చట్టమని, రెవెన్యూ ఉద్యగులు రైతులకు చట్టం గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు.

నకిలీ విత్తనాలను నియంత్రి

నకిలీ విత్తనాల తయారీ వ్యవస్థను రూపుమాపేదుకు కలెక్టర్ కృషి చేయాలని, నకిలీ బీటీ విత్తనాలు తయారు చేస్తున్న ముఠాపై చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాది, రైతు కమిషన్ సభ్యుడు సునీల్, భూభారతి లోని సెక్షన్లను క్షుణ్ణంగా రెవెన్యూ అధికారులకు వివరించారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ భూమి హక్కుల భద్రత, భూసమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పు తేవడానికి కొత్త ఆర్‌వోఆర్ చట్టం ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. భూభారతి చట్టంపై అవగాహన కలిగించేందుకు రేపటి గురువారం నుంచి నెలాఖరు వరకు రోజుకు ఒక మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించి రెవెన్యూ సిబ్బందికి ప్రజలందరికీ తెలిసేలా సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో రైతు కమిషన్ సభ్యులు కేవీ నర్సింహారెడ్డి రాంగోపాల్ రెడ్డి రాములునాయక్, భవాని, అదనపు కలెక్టర్ అమ రేందర్, వ్యవసాయాధికారి చంద్రశేఖర్, రెవెన్యూసిబ్బంది ఉన్నారు.

భూ భారతితో రైతులకు మేలు

వంగూరు, ఏప్రిల్ 16 : భూ భారతితో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పోల్కంపల్లిలో రైతు వేదికలో రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు పరిష్కరించకోవడం ఎంతో సులభమన్నారు. వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అంతకు ముందు కొండారెడ్డిపల్లిలో సింగిల్‌విండో ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వంగూరులోని తాసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమ రేందర్, ఆర్డీవో శ్రీనివాసులు, డీఏవో చంద్రశేఖర్, తాసీల్దార్ మురళీమోహన్, డీటీ వెంకటరమణ, ఎంపీడీవో బ్రహ్మచారి, ఏవో ప్రియదర్శిని, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పండి తారావు, నాయకులు కృష్ణారెడ్డి, వేమా డ్డి, రమేశ్‌గౌడ్, మల్లయ్య, శంకర్ పాల్గొన్నారు.

ఉచిత కంటి శుక్లాల పరీక్షా శిబిరం

- డీఎంహెచ్‌వో కేవీ. స్వరాజ్యలక్ష్మి

కంటి శుక్లాలను పరీక్షిస్తున్న డీఎంహెచ్‌వో

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 16 : జిల్లావైద్యారోగ్య శాఖ అంధత్వ నియంత్రణ సంస్థ సంయుక్తంగా బుధవారం నిర్వహించిన ఉచిత కంటి శుక్లాల పరీక్షా శిబిరాన్ని డీఎంహెచ్‌వో కేవీ.స్వరాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ శిబిరం నాగర్‌కర్నూల్ జిల్లా పాత కలెక్టరేట్‌లోని కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయస్సు రీత్యా కంటి శుక్లాలు ఏర్పడు తాయన్నారు. ముఖ్యంగా వృద్ధుల్లో కంటి శుక్లాలు ఏర్పడడంతో తాత్కాలిక అంధత్వం కలుగుతుందన్నారు. ఇది కేవలం కంటికి శస్త్ర చికిత్స నిర్వహించి ఐవోఎల్‌ను అమర్చడం ద్వారా చాలా సులభంగా సరి చేయవచ్చని తెలిపారు. ఈ శిబిరంలో 142మందిని పరీక్షించి అర్హులైన 38మందికి ప్రాథమికంగా రక్త పోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి మహబూబ్ నగర్‌లోని ఏను గొండలో గల లయన్స్ రాంరెడ్డి దవాఖానకు ప్రత్యేకఅంబులెన్స్ ద్వారా పంపించారు. కార్యక్రమంలో నేత్రాధికారి బాలాజీ, డీపీవో రేణయ్య, అసిస్టెంట్ మలేరియా, అధికారి శ్రీనివాసులు, రాజేశ్, హెల్త్ ఎడ్యుకేటర్ నర్సింహ, డీపీఎంవో సుకుమార్‌రెడ్డి, ప్రకాశ్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొంటాం

బిజినేపల్లి, ఏప్రిల్ 16 : రైతు పండించిన ప్రతి వరి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లట్టుపల్లిలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతు పండించిన ధాన్యాన్ని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. బిజినేపల్లిలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌పాఠశాలకు కూచకుళ్ల పౌండేషన్ తరపున 10గ్రీన్ బోర్డులను అందజేశారు. కార్యక్రమంలో రాములు, తిరుపతయ్య, రాము, పర్వతాలు, వెంకటేశ్‌గౌడ్, మాన్యానాయక్, కృష్ణ, ముక్తార్, కృష్ణారెడ్డి, ఎంపీడీవో ఖతాలప్ప ఉన్నారు.

టీచర్‌పై కేసు నమోదు

నిరసన వ్యక్తం చేస్తున్న జిల్లా స్వేరోస్ నాయకులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 16 : నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూలు కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన ఇంగ్లీష్ టీచర్ కళ్యాణిపై ఫోక్సో కేసు నమోదైనట్లు తెలిసింది. ఈనెల 6వ తేదీన యామిని అనే విద్యార్థిని స్టడీ అవర్‌కి రాలేదన్న కారణంతో 3 గంటలపాటు నిల్చోబెట్టి బాత్రూమ్‌కు సైతం వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని, దీంతో సదరు విద్యార్థిని చేయి కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా విషయం బయటకు పొక్కింది. దీంతో సదరు టీచర్ పై చర్యలు తీసుకోవాలని టీచర్ టార్చర్ భరించలేమని విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. సదరు టీచర్ వేధింపులు భరించలేక పోతున్నామని, బాత్రూమ్‌లో స్నానం చేస్తుండగా ఫొటోలు తీసి ఇతరులకు పంపుతుందని, చిన్న చిన్న కారణాల చూపి తమను టార్చర్‌కు గురిచేస్తుందని విద్యార్థినీలు బహిరంగంగా చెప్పడంతోపాటు విద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనతో పాఠశాలను సందర్శించిన డీఈవో, కేసీబీవీ ఉన్నతాధికారులు పాఠశాలలో విద్యార్థినీలను టీచర్ వేధింపులపై క్షుణ్ణంగా విచారణ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై టీచర్‌పై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిసింది. కేసు నమోదు అనంతరం విచారణ చేపట్టాల్సిన పోలీసులు పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్‌కు వెళ్లిందన్న కారణం చూపి నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో టీచర్‌పై కేసు కాకుండా ఎవరో కాపాడుతున్నారనే అనుమానాలు విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలిసి పోయింది. తమను ఇంత ఇబ్బందులకు గురిచేసిన టీచర్‌పై చర్యలు తీసుకోవాల్సిందిపోయి ఆమెకే సపోర్టు చేస్తుండడంపై మండిపడుతున్నారు.

కుక్కల దాడిలో జింక మృతి

- మ